కథ

# మౌనపోరు

''నాకు తెలిసి ఈ ప్రపంచంలో రెండే ... హాలు. ఒకటి అవసరం నిమిత్తం దగ్గ రయ్యేవారు. రెండు అవకాశాన్ననుసరిం ... దూరమయ్యేవారు. మార్క్స్ మహాశ యుడు సెలవిచ్చినట్లు ఈ స్నేహాలన్నీ అ( ... ధనం) సింహాసనం చుట్టూ తిరిగేవే.

''స్నేహానికన్న మిన్న లోకంలో లేదని, ప్రాణంలో ప్రాణం-రక్తంలో రక్తమని, అదనీ, ఇదనీ సొదే తప్ప నిజంగా స్నేహితులనే వాళ్లు ఈ లోకంలో మిగిల న్నారా?'' అని అనుమానమొస్తుంటుంది నాకు. అమ టకొస్తే ప్రేమ, ఆత్మీయత, మమకారాలూ అంతరిం పోతున్న సంగతి మెగా స్క్రీన్ మీది బొమ్మలా మన క ముందు కనిపిస్తూ ఉన్నదే.

''ఈ బంధాలన్నిటికీ సూత్రమొక్కటే- స్వార్థం వాడి స్నేహంతో ఒరిగేదేంత? వీడివల్ల జరిగేదేంత? అని ఆలోచించడమే తప్ప ప్రతిఫలాపేక్షలేని మానవసం బంధాలేవి కొనసాగుతున్నాయో చెప్పండి?'' ఓ శుభ ముహూర్తంలో మా శ్రీవారికి ఇవన్నీ చెప్పాలనుకుం టాను. కానీ, అదేంటో - ఆయనతో మాట్లాడేట ప్పుడు ఇంత కుదురుగా చెప్పలేను. ధైర్యం చేసి ఏదైనా చెప్తే-

''వసూ! నువ్వింకా చిన్న పిల్లవి. నీకేం తెలీదు. నువ్వూరుకో!'' అంటూ సుతిమెత్తగా కసురుకుంటారు.

కరక్టే, నేను చిన్నదాన్నే. ఒప్పుకుం టాను. అయినా లోకజ్ఞానానికి వయ సుతో, క్వాలిఫికేషన్‌తో, సర్టిఫికెట్లతో ఏంటి సంబంధం? అనుభవం కావాలిగాని....అలా ఆలోచించినా ఆయన అనుభవాలు నాకన్నా గొప్పవే. కాని, ఏం లాభం? అనుభవాల నుంచి గుణపాఠాలు నేర్చుకోకపోతే, అవి పుస్తకాల్లోని పాఠాల్లాగా మస్తకా నికి దూరంగా వుంటాయి.

''గుడ్ మార్నింగ్ సర్!'' బెడ్‌రూంలో ఆలోచనల్లో మునిగిపోయున్న నన్ను, హాల్లో ఆయన్ని విష్ చేసిన అపరిచిత కంఠస్వరం డిస్టర్బ్ చేసింది.

'ఎప్పుడూ విన్నట్లులేదే! 'ఎవడో!' నాకెందుకూ?' అనుకుని, ఉండలేకపోయాను. ఎందుకంటే - ప్రతి ఒక్కరూ ఈయన్తో తీయగా మాట్లాడ్డం, ఈయనేమో మనసంతా ముద్దచేసి వాడి అరచేతిలో పెట్టడం, వాళ్లు నిర్దాక్షిణ్యంగా దాన్ని నలిపేస్తుంటే ఈయన 'అలాగే', 'అలాగే' అంటూ మరోమాట రానట్టు మౌనంగా భరించడం.

నేనిలాగే ఉపేక్షిస్తే ఆయన పరిస్థితేంగాను? ఇప్ప టికే 'క్షణం తీరికలేని, దమ్మిడీ ఆదాయం లేని' పనులు. 'కులం' చెడగొట్టుకునైనా, 'సుఖం' దక్కిం చుకోవాలన్న విజ్ఞత లేదు. ఛ ఏం మనిషో?!

''వసూ! ఓసారిలా రా!'' పిలుపు. దినికేం లోటు లేదు. వచ్చిన వాళ్లందరితో పరిచయాలు. ఏం జేసు కోను? కావాలనే రెండు మూడుసార్లు పిలిపించుకు న్నాక వెళ్లాను హాల్లోకి. మొహానికి నవ్వునతికించుకుని.

''వీడు నా చైల్డ్‌హుడ్ ఫ్రెండు. ప్రసాద్!'' పరి చయం చేశాడు.

ఆ శాల్తీని చూస్తే నమస్కారం కూడా చెయ్యాలని పించలేదు. మాసిన గడ్డంతో పోటీ పడ్తున్న గుడ్డలు, చైతన్యం లేని మొహంలో ప్లాస్టర్ లాంటి నవ్వు.

''టీ పెట్టవోయ్!'' మా వారి ఆజ్ఞ. ఇరానీ హోటల్లో 'దో చాయ్!' అని ఆర్డరు వేసినట్లు.

''పాలయిపోయాయండీ!''అన్నాను నిర్మొహమా టంగా. ఈ రోజు ఆదివారం. పని మనిషి కూడా రాన న్నదన్న సంగతి గుర్తొచ్చింది.

నిజం చెప్పొద్దూ. మా ఆయన మొహం చూస్తే జాలేసింది. ఆయన తన కోసం ఏమీలేకపోయినా బాధ పడరు. ఎవ్వరినిబ్బంది పెట్టినా అంతకు పదిరెట్లు ఇబ్బంది పడిపోతారు. కాని, నాకూ బలహీనతలుం టాయి కదా!

నేను బెడ్‌రూమ్‌లో కూర్చున్నా, నా మనసు మాత్రం బయటి హాల్లో వాళ్ళ మధ్యలోకెళ్లి కూర్చుంది. కూడా శ్రవణేంద్రియాలను వెంటపెట్టుకొని.

''సారీ రా! చాలా రోజుల తర్వాత కలిశావ్; కనీసం టీ కూడా ఆఫర్ చేయలేకపోతున్నాను.'' ఈయన సంజాయిషీ.

''నో ప్రాబ్లెం యార్! నీతో కలవడం కంటే గొప్ప ఆనందం ఏం వుంటుంది?'' ప్రసాద్.

ఈ ఓవర్ బిహేవింగే నచ్చదు నాకు.

''పిల్లలు బావున్నారా?'' మా శ్రీవారు.

''ఆ!''ప్రసాద్ పొడి సమాధానం.

''బిజినెస్ ఎలా సాగుతోంది?'' ఈయన.

''.....'' ప్రసాద్ మౌనం నాలో ఎన్నో ప్రశ్నలు రేపు తోంది. అంతవరకూ అతని పట్ల పేరుకున్న సాను భూతి స్థానంలో రకరకాల అనుమానాలు నాలో. అత నేదో అవసరానికే వచ్చాడన్న నా సందేహం బలపడింది.

''మాట్లాడవేరా?'' మా ఆయన గొంతులో ఆదుర్దా (ఈయన కొంపేదో అంటుకుని పోయినట్లు)

''అరే ఏమిటది? కళ్లు తుడుచుకో!'' మావారు.

ప్రసాద్ కళ్ళనీళ్లు పెట్టుకున్నట్లున్నాడు.

''కూల్ డౌన్ యార్! అసలేం జరిగిందో చెప్పు.'' ఆయన గొంతులో కల్తీలేని సానుభూతి.

ఆ శాల్తీ ఓ కథ చెప్పాడు. ఉన్న చిల్లరకొట్టు వ్యాపా రానికి తోడు దీపావళికి టపాసుల దుకాణం పెడితే, అది దొంగ సరుకనే విషయం బుజువై, కొట్టును కూడా సీల్‌చేసి, ఇతణ్ని పార్టనర్స్‌నీ బొక్క లోకి తోశారు. తర్వాత పోలీసోళ్ల చేతులు తడపటానికి అధమం నలభైవేలు కావాల్సొ చ్చింది. ఇరవై సర్దుబాటు అయ్యాయి. మరో ఇరవై వేలైతే గట్టెక్కుతాడు. అది ఎలాగైనా ఈయన సర్దాలి- ఇదీ పిండితాంశం.

ఈయనగారు ఆలోచనలో పడ్డట్టున్నారు.

''ఎప్పటి వరకు కావాలి?'' నేనూహించినట్లే అడి గారు. ఎక్కడ తెచ్చి సర్దుతారో మరి?

''రేపు సాయంత్రం వరకైనా...''ప్రసాద్ నసి గాడు. ఏం సమాధానం చెబుతారోనని ఊపిరిబిగ బట్టా.

''సరే చూద్దాం! ఎందుకైనా మంచిది, నువ్వు కూడా మరో ప్రయత్నం చేయి.'' అన్నారు. 'పాపం ఆ ద్వితీయార్థం మాత్రం ఎలా వచ్చిందో? అసలు రాకూ డదే?' అనుకోకుండా ఉండలేకపోయాను.

ఆ 'వచ్చినవాడు' బయటికెళ్లడమే తరువాయి గబు క్కున హాల్లోకి వెళ్లాను.

''ఎక్కడ్నుంచి తెస్తారు డబ్బు?'' సాధ్యమైనంత కూల్‌గా అడగటానికి వ్యర్థ ప్రయత్నం నాది.

''వాడు నా బాల్య స్నేహితుడే!''

''అతడెవ్వరని నేనడగలేదు. డబ్బె క్కడి నుంచి తెస్తారని అడుగుతున్నా!'' దాదాపు అరచినంతపని చేశాను.

''ప్రయత్నిద్దాం!'' మొహం పక్కకి తిప్పుకున్నారు.

★★★

మధ్యాహ్నం మంచి నిద్రలో వుండగా ఫోన్ మోగింది.

విసుక్కుంటూ ఫోనెత్తాను.

''ఆ! ఆ! వాళ్లావిడ్నే. ఇంతకూ మీరెవరండీ?'' విసుగుదల నణచుకుంటూ నేను.

''నేను వాళ్ల కొలీగ్ సంగమేశ్వర్‌ని మాట్లాడుతు న్నానండీ...మీరోసారి సాయిరాం హాస్పిటల్‌కి రావా లండీ!'' అతని గొంతులో కంగారు వినిపించింది అప్పుడు.

అప్పటివరకూ నన్నావరించిన నిద్రమత్తు పటాపం చలైంది.

''ఎందుకు?'' లక్ష సందేహాలు నాలో.

''మరేం లేదండీ!... మీవారికి చిన్న యాక్సిడెంట్ . కంగారు పడాల్సిన పన్లేదు. పెద్దగా దెబ్బలేం తగ ల్లేదు. సాధ్యమైనంత త్వరగా రండి! నేను హాస్పిటల్ నుంచే మాట్లాడుతున్నా.'' ఫోన్ క్రెడిలయ్యింది.

నా నవనాడులూ క్రుంగిపోతున్న భావన. మంచం మీద కూలబడిపోయాను. నాకు తెలియకుండానే దుఃఖం ఆవరించింది. కళ్లు వర్షించసాగాయి. యాంత్రి కంగా గబగబా తయారై బయటికెళ్తుంటే గుర్తొ చ్చింది, డబ్బులు అవసరమవుతాయి కదా!

అత్యవసర పరిస్థితుల్లో పనికొస్తుందని చెక్‌బుక్‌లో ఎప్పుడూ ఒకటి రెండు లీవ్స్ సైన్ చేసి ఉంచుతారు

ఆయన. చెక్ తీసుకుని, అమౌంట్ ఎంతుందోన పాస్ బుక్ చూశా.

కేవలం నాలుగు వందలుంది.

ప్రసాద్‌తో కల్సిన ముందురోజు 9 100 అంటే.... ఆలోచించే సరికి నా బాధ రెట్టింపయి ది.

బాధల్లో ఉన్నప్పుడు సాటివారికిచ్చే ఓ ర్పు కంటే, డబ్బు పెంచే ఆత్మవిశ్వాసమే గొప్పది. ఈ రిస్థి తుల్లో కూడా ఆయన మీద విపరీతమైన సం, నామీద నాకే జాలి కలిగాయి.

★★★

''ఈ ఉత్తరం చూడండి!''

ఆయనింకా పూర్తిగా కోలుకోలేదు. భగవ ుడి దయవల్ల ప్రాణాపాయ స్థితి కల్గలేదు గాని, ఒక కాలు ఫ్రాక్చరయింది. పట్టీ తీసేసినా కాలుమీద పూర్తి భారం మోప లేకపోతున్నారు. మా అన్నయ్య సకాలంలో ఆదుకోవడం వల్ల ఆర్థికంగా ఇబ్బందులేం ఎదురుకాలేదు. కాని, డబ్బు తన అవసరానిక్కూడా ఉంచుకోకుండా పరులకిచ్చేసిన ఈ దానకర్ణుడి మీద మాత్రం అక్కస్సు తగ్గలేదు. ప్రసాద్‌నైతే కనీసం మాటవరసకైనా అడగలేదు.



అంతలో ఈ ఉత్తరం. అగ్గిలో ఆజ్యంలా.

''ఎక్కడి నుంచి?' క్యాజువల్‌గా ఆయన.

''ఇంకెక్కడ్నుంచి. మీ స్నేహితుడు ధీరేంద్ర రాశాడు.''

'స్నేహితుడు' అనే మాటను వ్యంగ్యం పంటికింద నొక్కాను.

''ఏంటట?'' ఆయన ప్రసన్న వదనం. ఎప్పటిలాగే ఉడికిస్తూ.

''మీరు చావుబతుకుల్లో ఉన్న సంగతి తెలిసీ ఆయనగారు రాలేకపోతున్నారట. ఇంతకు మించిన రాచకార్యాలేవో ఉన్నాయట. వీలు చూసుకుని త్వరలో వస్తానని రాశాడు. పైగా విష్ యూ స్పీడీ రికవరీ అంటూ కోటింగొకటి'' దాచుకోలేని కోపం నాది.

''వసూ! నువ్వు రోజురోజుకూ చిన్నపిల్లవై తు న్నావోయ్!'' నా గాయంపై లేపనం పూసే య ూ యనిది.

''మనుషులన్నాక సమస్యలుండడం సహ ం! వాడికెంత కష్టం లేకపోతే అలా రాస్తాడు? ఎద వా ళ్లను మన స్థానంలో ఊహించుకున్నప్పుడు నకే బాధా కల్గదు.... అసలు...'' ఆయనింకేదో చె బో తున్నారు.

''ఏవిటండీ మీరు చెప్పేది? మీరలా చూస ుం టారు సరే! అందరూ మిమ్మల్ని చూడొద్దూ?!''

''వసూ...''

''మీరు మాట్లాడకండి.. ఆ ధీరేంద్రకు మీ ంత చేశారు! యాక్సిడెంటై కాలూ, చేయి విరిగి ఆస్పత్రి పాలైతే ఆయనగారి అమ్మా, నాన్నలెక్కడున్నారో కాని, సెలవు పెట్టుకుని రాత్రీ పగలు ఆస్పత్రిలో కంటికి రెప్పలా కాపాడలేదా? సొంత తమ్ముడికంటే ఎక్కువగా చూసుకున్నారు గదండీ! అటువంటి ధీరేంద్ర కృతఘ్నత తలచుకుంటేనే....''

దుఃఖమాగలేదు నాకు. ఆయన హృదయం మీద ఒరిగిపోయానలాగే.

లాలనగా నా వీపు నిమిరారు.

''వసూ! అందుకే నిన్ను పసిదానివన్నది. ఉపకారం చేసినప్పుడు ప్రత్యుపకారాన్ని ఆశించడంలో తప్పులేదు. కాని, ప్రతిఫలాన్నాశించే పరొకరికి సాయం చేయడం మాత్రం సరికాదు. దురదృష్టవశాత్తూ ఈనాడు మానవ సంబంధాలన్నీ ఇలాగే ఉన్నాయి.

''ఆత్మవత్ సర్వభూతాని..... అన్న సత్యాన్ని గ్రహించి, మనకు చేతనైన సహాయం చేయాలి. అంతేగాని మనం ఈ పని చేయడం వల్ల ప్రయోజనముందా, లేదా అని సాయం చేస్తే అది సాయం కాదు ఒక వ్యాపార లావాదేవీ మాత్రమే. మనం చేసిన ఉపకారానికి ఎదుటి వాళ్ళ నుంచి ప్రత్యుపకారం అందలేదని బాధపడినంత కాలం మనం మనుషులమే. అలా ఆశించనప్పుడే మానవులమవుతాం.''

తలెత్తి ఆయన కళ్లలోకి చూశాను.

ఏ కల్మషమూ లేక తళుకులీనుతున్నాయి.

తేలికైన హృదయంతో ఆయనలో ఒదిగిపోతూ అనుకున్నాను. ''మీలా ఆలోచించగలిగే స్థితికి చేరుకోవడానికి ఇంకో జన్మ కావాలి!'' అని.

★

'దోరవేటి'